ఈ వారం కథ

# ఒకేటంకెల ఒకసంబ్లి

## కలిసిరాసిన 'కల'దు కథ!

ఒకానొక ప్లస్‌కు ఓ మైనస్ తోడు కలిసింది. ప్లస్ మైనస్‌తో ప్లస్‌గా కలలుగంటున్న తరుణంలో ఆ ఓ మైనస్ మైనస్ అయ్యింది. తరువాత కొన్నాళ్ళకు అలలా అడుగిడిన మరో మైనస్ ప్లస్‌కు ప్లస్ అవుతున్న వేళ ఓ మైనస్ మళ్ళీ 'కల'సింది. ఈ రెండు మైనస్‌లు ప్లస్‌ను చివరికి మైనస్ చేశాయా? ప్లస్ చేశాయా??

'కల', 'అల' కలిసి తేల్చిన ప్లస్ లెక్కలో మిగిలింది సశేషమా? విశేషమా?

... తెలుసుకోవాలంటే 'కల'వోకగా సాగిన ఈ కథలోకి వెళ్ళండి...

కొండలు, గుట్టలు కలిసి తిరిగేవాళ్ళం. తాను దానిమ్మపూలని కోసుకుని "నేను అనార్కలిని" అంటూ తలలో అలంకరించుకునేది. గోరింటాకు కోసేవాళ్ళం. వళ్ళంతా గాట్లు పడేవి. అయినా మా తిరుగుళ్ళు మామూలే

తీసేశాను జాగ్రత్తగా అక్షరాలు దిద్దినట్లు.

"నొప్పి తగ్గిందా"


"ఉహూ... ఇంకా నొప్పిగానే వుంది" గారంగా అంది లత.

ఇంటికెళ్ళిం తర్వాత మా అమ్మమ్మతో చెప్పి

కు మగపిల్లలెవరూ లేరు. మాతోపాటే అమ్మమ్మ కూడా ఆ ఊరు వదిలి వచ్చేసింది. అప్పుడు చూసిన లతను మళ్ళీ ఎన్నాళ్ళకు చూశాను!?

నాన్నకు హైదరాబాద్ బదిలీ అవడంతో మా మకాం అక్కడికి మారింది. నేను కాలేజీలో చేరాను. ఏళ్ళు గడుస్తున్నా ఒక్కసారైనా ఆ ఊరు వెళ్ళే అవకాశం రాలేదు. లతను వదిలి ఒక రెండేళ్ళు వుండేసరికి నా గుండె బరువెక్కింది. అంతే. ఉన్న పళాన ఎవరికీ చెప్పకుండా ఆ ఊరెళ్ళాను. తీరా వెళ్తే తాతయ్య ఇల్లు కాంతి విహీనంగావుంటే... లతవాళ్ళ ఇంటికి తాళం!

లతా వాళ్ళ నాన్న లైన్‌మెన్. డ్యూటీలో వుండగా కరెంట్ స్తంభం ఎక్కాడట ఏదో కనెక్షన్ కోసం. మరెవరో ఇది తెలియక ఫ్యూజ్ పెట్టారు. అంతే! కరెంట్ షాక్ తగిలి నేలమీదపడి అక్కడికక్కడే చనిపోయాట్ట. ఉన్న ఒక్కగానొక్క కూతురు లతను తీసు





అశోక్.వి.కె
శర్మ దొడ్ల
శ్యామల.జి


శరద్ఋతువు వచ్చేసింది. తొలకరి జల్లులు నేలను తడిపి తరింపచేస్తున్నాయి. ఆ ఆనందానికి ఆనవాలుగా మధురంగా వీస్తోంది మట్టి తడిసిన వాసన. ఈ వాసనంటే ఎందుకో నాకు చిన్నప్పటినుంచీ చాలా ఇష్టం. ఆ వాసన తాలూకు పరిమళం నన్ను ఓ ఇరవైరెండేళ్ళు వెనక్కి తీసుకెళ్ళింది.

** ** **

ఆరవ క్లాసు చదువుతున్న రోజులు. సమ్మర్ వెకేషన్‌కు అమ్మమ్మ వాళ్ళ ఊరెళ్ళాం. తాతయ్య ఎక్స్ సర్వీస్‌మేన్ కనుక పట్టణ వాతావరణానికి దూరంగా గవర్నమెంట్ ఇచ్చిన సైట్‌లో ఇల్లు కట్టుకుని ఉంటున్నారు అమ్మమ్మ, తాతయ్య.

అక్కడంతా పచ్చిక మైదానాలు, ఎత్తుగాలేని కొండలు, అక్కడక్కడా చెక్కలతో కట్టిన ఇళ్ళు, గొర్రెల గుంపులు, పక్షుల సమూహాలు. అదంతా ఓ సుందర దృశ్యం.

** ** **

ఆ మైదానాల్లో లత, నేనూ ఎన్నో వేల అడుగులు కలిసి నడిచాం. లతకోసం ప్రతిరోజూ నిరీక్షణ. తాను పచ్చిక మైదానాల మీద అలవోకగా తేలుతూ వస్తుంటే ఆమె పాదాల కదలిక పచ్చని తివాచీమీద గులాబీలు నడిచినట్టుండేది.

చెప్పిన సమయానికి పదినిముషాలు ఆలస్యం అయినా పది యుగాల నిరీక్షణ అంత అసహనంగా వుండేది. రాగానే నా కొండంత కోపాన్ని ఓ చిరునవ్వుతో చెరిపివేసేది. ఎన్ని కబుర్లో, ఎన్నెన్ని ఊసులో.

'సీతాకోక చిలుక్కి అన్ని రంగులెందు'కుంటాయంటే, "బ్రహ్మదేవుడు అన్ని బొమ్మల్ని చేసిన తర్వాత సీతాకోకచిలుకల్ని చేశాడు. అందుకే మిగిలిపోయిన రంగులన్నింటినీ కొద్దికొద్దిగా అద్దాడని" చెప్పేవాణ్ణి.

ఓరోజు మొగలిపూల కోసం చాలాదూరం వెళ్ళాం. పూలని కోసుకుని బయలుదేరేసరికి పొద్దుపోయింది. సూర్యుడు సముద్రంలో మునిగిపోయాడు. రేరాజు తన ప్రకృతి చెలిని మెల్లిగా ఆక్రమించుకుంటున్నాడు. దారంతా దట్టమైన పొదలు, కీచురాళ్ళ శబ్దాలు. పక్కనే లత నా చేయి పట్టుకుని నడుస్తోంది. ఆ అనుభవం ఆనందానుభూతినిస్తున్నా ఆ వాతావరణం మాత్రం భయాన్ని కలిగిస్తోంది. అయినా నేను లతకి నా భయాన్ని కనబడనీకుండా నడుస్తున్నా లతమాత్రం నా చెయ్యి పట్టుకుని, నా భుజానికి తన తలని ఆన్చి, బిత్తరగా చూస్తూ నడుస్తోంది. ఆ అనుభూతి నా భయాన్ని మరిపింపజేస్తోంది. లత మెత్తని స్పర్శ

మందువేయిస్తాలే పద.

** ** **

అక్కడ జనం సందడి అంతగా ఉండదు. కొండలావున్న బండ. పక్కనే పారే కాలువ. పచ్చని చెట్లు, పచ్చిక బయళ్ళు, పక్షుల కిలకిలారావాలు. దూరంగా కనబడే చెక్క ఇళ్ళు. వాతావరణం పడుచుపిల్ల సొగసులా ఉంటుంది.

ఆ బండపై నేనూ, లత.

స్కూలు పుస్తకాలు చదువుకుంటూనో, కథలూ, కబుర్లు చెప్పుకుంటూనో సరదాగా గడిపేవా

## ఆదివారం ఉదయం
## స్టాఫ్ స్టఫ్!

ఏమీ ఎరుగని పదకొండేళ్ళ వయసులో కూడా ఏదో గిలిగింత కలిగించింది. లత నాకు దగ్గరవుతున్నకొద్దీ నేనూ తన భుజంమీద చెయ్యేసి, పొందికగా పట్టుకు నడిపిస్తున్నాను.

"స్స్... అబ్బా!"

"ఏంటి? ఎక్కడ"

కాళ్ళవంక చూపించింది.

లేత గులాబీకి ముల్లు గుచ్చుకున్నట్లుంది. ముల్లు

ళ్ళం.

అంత చిన్నవయసులో ఏమిటో అదోవిధమైన ఆత్మీయతతో కూడిన ఆకర్షణ ఇద్దరినీ కట్టిపడేసేది! పసిమనసుల మధ్య పసిమి ఆప్యాయత!

రాకూడని సమయం రానేవచ్చింది. నేను ఎనిమిదో తరగతిలో ఉండగా పిడుగుపాటులా వచ్చిన వార్త మా తాతయ్య మృతి. లత నిజంగా నా కళ్ళలో కన్నీరైంది. అమ్మమ్మ ఒంటరిదైపోయింది. తాతయ్య

కుని వాళ్ళమ్మ ఎవరో దూరపుబంధువుల దగ్గరకు వెళ్ళిపోయిందిట.

అది ఏవూరో ఎవరికీ తెలియదు.

నాలా కాలానికీ వయసొచ్చింది! ఇరవైరెండేళ్ళ వయసులో నేనూ ఒక ఉద్యోగినయ్యాను. అమ్మమ్మ వార్థక్యానికి చేరుకోవడంతో ఆమె కళ్ళముందు నాకు పెళ్ళి చెయ్యాలన్నది అమ్మా, నాన్నల పట్టుదల. అందరిలా మార్కెట్లో నిలబడి, ఎందరో అమ్మాయిల్ని పెళ్ళిచూపుల వేదికపై చూశాను. ఊహూ ఒక్కరి మనసులోకైనా తొంగిచూడలేకపోయాను.

ఆడపిల్లంటే ఇలా వుండాలి. పెళ్ళంటూ చేసుకుంటే ఇలాంటి అమ్మాయినే చేసుకోవాలి అన్న మానసిక ముద్ర చిన్నతనంలో లతను తొలిసారిగా చూసినప్పుడు, ఆమెతో స్నేహం చేసినప్పుడే నాలో పడింది. మరిప్పుడేమిటి చేయడం? నా లత ఏమైపోయినట్టు? ఎక్కడున్నట్టు?... నా పెళ్ళి అమ్మమ్మ ప్రాణంతో ముడిపడివుందే!?... అసలు లతకు నేను

(మిగతా పక్క పేజీలో)

